క్లుప్తంగా

ఇళ్ల స్థలాల పరిశీలన


ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ కిశోర్

పిఠాపురం: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో నవ రత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో కేటాయించిన స్థలాలను సోమవారం ఆర్డీఓ కిశోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో కోర్టుల్లో పెండింగ్ కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు కేసులు లేని భూముల్లో వెంటనే ఇళ్ల స్థలాలు అప్పగించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి స్థలాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

సామర్లకోట: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జె.రామారావు సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులతో పాటు ఆయా శాఖల అధికారులు హాజరవుతారన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు సతీష్



కొత్తపల్లి: అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో వచ్చేనెల 3 నుంచి జరగనున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మూలపేట జెడ్పీ పాఠశాల విద్యార్థి పి.సతీష్ ఎంపికైనట్లు హెచ్‌ఎం జి.శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు పోటీల్లో 9 తరగతి చదువుతున్న పి.సతీష్ ఎంపికైనట్లు తెలిపారు. సతీష్‌ను, శిక్షణ ఇచ్చిన వ్యాయాయ ఉపాధ్యాయుడు హరిబాబు, సునీత, ప్రసన్నకుమార్‌లను సర్పంచ్ కంభాల మౌనిక, ఎంపీటీసీలు అడ్డా పాప, గోగు లోవకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్తిబాబు

సామర్లకోట: మండల పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అన్నారు. ఎంపీడీఓ డి.శ్రీలలిత అధ్యక్షతన ఎంపీటీసీ సభ్యులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకూ నిధులతో జరగాల్సిన పనులపై సమీక్షించారు. పనులను వేగవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకు రావాలన్నారు.

ప్రపంచ శాంతికి ప్రార్థించాలి

పెద్దాపురం: ప్రపంచ శాంతి కోరుతూ ప్రతీ ఒక్కరూ ప్రార్థించాలని క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు నంగిన సత్యానందం, ప్రముఖ వైద్యులు చిర్రావూరి గంగారావు, శాంతివర్ధన మినిస్ట్రీస్ అధినేత రాయవరపు వీరబాబులు అన్నారు. పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ సైకిల్ సువార్త యాత్రను జెండా ఊపి సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ క్రీస్తు ఆచరణలో నడవడం వల్ల ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్(సీజీఎం) వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్, వంకా జాన్, అభిషేక్, బ్లెస్సింగ్, జేమ్స్, పోలవరపు పైడిరాజు, బొందల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో గౌరీదేవీ ప్రతిష్ఠ

కొత్తపల్లి: స్థానికంగా ఉన్న బీటువీధిలో సోమవారం గౌరీదేవీని ఘనంగా ప్రతిష్ఠించారు. గౌరీశంకర ఉత్సవ కమిటీ సభ్యులు కొండక వీరభద్రరావు మాట్లాడుతూ వరిదుబ్బును గౌరీదేవిగా భావించి ఆ రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం ఊరేగించి ఆ తర్వాత బాల కన్యతో ప్రతిష్ఠిస్తామన్నారు. 30 రోజుల పాటు గౌరీదేవీకి ఆ కన్యతో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలను చేయించి కార్తిక పౌర్ణమి, మూడు రోజుల ముందు గౌరీశంకరుడిగా బావించే నందీశ్వరుని ఊరేగింపుగా తీసుకువస్తామన్నారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలను నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆచారమని ఆయన తెలిపారు. దీంతో గౌరీదేవీ ఉత్సవాలు ముగుస్తాయన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

బ్రౌన్‌పేటలో భారీ అన్నదానం

సామర్లకోట: స్థానిక బ్రౌన్‌పేట కనకదుర్గ ఆలయం వద్ద సోమవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శరన్నవరాత్ర ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త నూతలపాటి సింహాచలం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సుమారు 5 వేల మందికి అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్ చేతుల మీదుగా పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మానవ హక్కుల సంఘ అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ, జుత్తుక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి రక్ష - జగనన్న సురక్ష

- ఇంటి ముంగిటకే వైద్య సేవలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- ఇప్పటి వరకూ 6799 మందికి పరీక్షలు


పొన్నాడలో రోగులకు ఉచితంగా మందులు అందిస్తున్న సిబ్బంది


రమణక్కపేటలో రోగి వివరాలు సేకరిస్తున్న వైద్యాధికారి

కొత్తపల్లి: ప్రజల ఆరోగ్యనికి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేదల ఆరోగ్య పక్షపాతి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీతో పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తే, ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేసి వైద్య సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో ప్రతి ఇంటికీ వైద్య బృందం వెళ్లి ప్రతి కుటుంబ సభ్యుడి ఆరోగ్యమే లక్ష్యంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. కార్పొరేట్ స్థాయి వసతులు యూపీహెచ్‌సీలకు అందుబాటులోకి వచ్చినప్పటికీ, సురక్షతో ఇంటివద్దనే అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తూ కనీసం ఆస్పత్రికి వెళ్లే అవకాశం లేని వృద్ధులు, వికలాంగులకు ఎంతో మేలు జరుగుతోంది. ఉచితంగా వైద్య పరీక్షలు, స్పెషలిస్టు వైద్య సేవలు, మందులు, కంటి పరీక్షలు, కళ్ల అద్దాలు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరాపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటి వరకూ మండలంలో అమీనాబాదు సచివాలయాలు పొన్నాడ 2, 1, గోర్స, కొండెవరం 2, 1 కుతుకుడుమిల్లి, ఉప్పాడ–1, కొత్తమూలపేట, నాగులాపల్లి 2, ఉప్పాడ 1, 2, 3, మూలపేట, పాత ఇసుకపల్లి, కొత్తపల్లి, యండపల్లి 1, 2, శ్రీరాంపురం, రమణక్కపేటలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించారు.

పరీక్షల వివరాలు ఇవీ..

కొత్తపల్లి, నాగులపల్లి, కొమరగిరి పీహెచ్‌సీలలో 22 వైద్య శిబిరాలు నిర్వహించి 6799 మందికి పరీక్షలు చేశారు. అలాగే ఆ శిబిరాల్లో 1370 మందికి కంటి పరీక్షలు చేసి 280 మందికి కళ్లజోళ్లు అందజేశారు.

104 రకాల మందులు పంపిణీ



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో రోగులకు 104 రకాల మందులను పంపిణీ చేయడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి శిబిరంలో సుమారుగా ఐదుగురికి ఆరోగ్యశ్రీ వైద్యాన్ని సిఫార్సు చేస్తున్నాం. ఈ శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వైద్య పరీక్షలు అందించడంతో పాటు పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నాం.

– రాజ్‌కుమార్, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, కొమరగిరి

ఇది ఒక బృహత్తర కార్యక్రమం



జగనన్న ఆరోగ్య సురక్ష ఒక బృహత్తర కార్యక్రమం. గతంలో ఏ ప్రభుత్వమూ ఇలా పేదలకు వైద్య సేవలు అందించలేదు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించడం అభినందనీయం.

– కె.సూర్యకాంతం, గోర్స

ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా



ఏదైనా జబ్బు చేస్తే పిఠాపురం, కాకినాడ వెళ్లి డబ్బు ఖర్చుతో రెండు, మూడు రోజులు తిరగాల్సి వచ్చేది. మాలాంటి వాళ్లు కూలికి పోకుండా ఆసుపత్రుల చుట్టూ తిరిగే పరిస్థితి తప్పింది. మా ఊరికే పెద్ద డాక్టర్లు వచ్చి పరీక్షలు చేసి ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం బాగుంది. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న జగనన్నకు మాలాంటి పేదలు ఎప్పుడూ అండగా ఉంటాం.

– ఎం. చిన్నతల్లి, గోర్స

కోతకు గురైన కాజ్‌వే


వీకే రాయపురంలో కోతకు గురైన కాజ్‌వే

సామర్లకోట: మండల పరిధిలోని వీకే రాయపురం గ్రామం ఏలేరు కాలువలోని కాజ్‌వే కోతకు గురైంది. సుమారు 25 ఏళ్ల క్రితం ఏలేరు కాలువలో నిర్మించిన కాజ్‌వే గతేడాది కోతకు గురవడంతో రైతులు ధాన్యం తీసుకు రావడానికి అవకాశం లేని పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టరు కృతికా శుక్లా రూ.6.50 లక్షలు నిధులు విడుదల చేసి తాత్కాలిక మరమ్మతులు చేశారు. అయితే మరమ్మతుల్లో భాగంగా గ్రావెల్‌తో నింపేయడంతో ఏలేరు కాలువ ఉధృతి కారణంగా మళ్లీ కోతకు గురైంది. గ్రావెల్ స్థానంలో సిమెంట్ కాంక్రీట్ వేస్తే మరికొంత కాలం ఉండేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో పంట కోత దశకు చేరుకోవడంతో ధాన్యం రవాణా ఏవిధంగా చేయాలోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. సిమెంట్ కాంక్రీట్‌తో కాజ్‌వేకు మరమ్మతులు చేసి రైతులకు మార్గం చూపాలని రైతు సంఘ నాయకులు ఇంటి వెంకట్రావు, వెలమర్తి బుల్లిరాజు, తలారి దొరబాబు, అడబాల గోవిందులు కోరుతున్నారు.

శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి

ఎస్పీ సతీష్‌కుమార్


పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

కొత్తపల్లి: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. విధి నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. నేరం చేసేవారికి శిక్ష పడడం వల్లే నేరాలను అదుపు చేయవచ్చన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణకు దిశ యాప్‌ను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్య, భార్యభర్తల వివాదాలే వస్తున్నాయని, వీటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. తీరప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, సారాను నియంత్రించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఉత్సవాల పేరుతో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. తనిఖీల్లో సీఐ శ్రీనివాస్, ఎస్సై స్వామినాయుడు, సిబ్బంది ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపు

పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ లతాకుమారి

సామర్లకోట: సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలు అదుపు చేయడానికి అవకాశం ఉందని, దానికి వ్యాపారులు సహకరించాలని పెద్దాపురం పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి పిలుపునిచ్చారు. స్థానిక క్రైమ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని వ్యాపారులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. వ్యాపారులు విధిగా షాపులు, వ్యాపార సంస్థల వద్ద రోడ్డును కవర్ చేసేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల వల్ల ప్రతిఒక్కరికీ ప్రయోజనం కలగడంతో పాటు ఇతరులకు మేలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. సీసీ కెమెరాలతో ఏవిధంగా నేరస్తులను గుర్తించడానికి అవకాశం ఉంటుందో క్రైమ్ సబ్ డివిజన్ సీఐ కిషోర్‌బాబు వివరించారు. తాము గుర్తించిన వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పెద్దాపురం సీఐ రవికుమార్, సామర్లకోట సీఐ కె.దుర్గాప్రసాద్, క్రైమ్ సిబ్బంది, పట్టణ పరిధిలో వ్యాపారులు పాల్గొన్నారు.

నిబంధనలు మీరి ఓట్లు తొలగించొద్దు


ఈఆర్వో సుబ్బారావు


సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఈఆర్వో సుబ్బారావు

పిఠాపురం: నిబంధనలకు విరుద్ధంగా ఒక్క ఓటు కూడా తొలగించరాదని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కె.సుబ్బారావు ఎన్నికల సిబ్బందికి సూచించారు. నియోజకవర్గంలో పిఠాపురం మున్సిపాలిటీ, పిఠాపురం మండలం, గొల్లప్రోలు నగర పంచాయతీ, గొల్లప్రోలు మండలాల పరిధిలో ఆయా ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన సమగ్ర అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన బీఎల్‌ఓలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 27న ఎన్నికల జాబితా ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేశామన్నారు. నియోజకవర్గ ముసాయిదా ఓటరు జాబితాలో పురుషులు 1,14,261 మంది, స్త్రీలు 1,13,942 మంది, ఇతరులు ముగ్గురు మొత్తం 2,28,206 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వచ్చే ఏడాది జనవరి 1న అర్హత తేదీగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు నుంచి వినతులు డిసెంబర్ 9వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. 2024 జనవరి 5వ తేదీన ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని ఆయన తెలిపారు. దీనిలో బాగంగా బూత్ లెవెల్ అధికారులకు పూర్తి అవగాహన కల్పించామన్నారు. అర్హులైన ఓటర్ల నమోదు, మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా డబుల్ ఎంట్రీ పడిన ఓటర్లను ఎలక్షన్ కమిషన్ వారి నిబంధనల మేరకు తొలగించడం ద్వారా తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రత్యేక శిబిరాల ఏర్పాటు ద్వారా ఓటర్ల సవరణ చేపట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఒక వ్యక్తి మూడు కంటే ఎక్కువ క్లెయిమ్‌లు దాఖలు చేస్తే త్రీ మెంబర్ కమిటీ ద్వారా సదరు వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ప్రతి మంగళవారం సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితా సవరణపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

మోటార్లు, బోర్లను బాగుచేయండి

- సమస్యలపై అధికారుల నిలదీత
- గొల్లప్రోలు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ మంగతాయారు

పిఠాపురం: గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో చెరువులు కలుషితమవుతుంటే పట్టించుకోపోతే ఎలా అని కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. గొల్లప్రోలు నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం నగర పంచాయతీ చైర్ పర్సన్ గంధ్రేటి మంగతాయారు అధ్యక్షతన సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. 12వ వార్డు కౌన్సిలర్ సుబ్బారావు మాట్లాడుతూ జగనన్న కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. దీనికి ఏఈ ప్రభాకర్ బదులిస్తూ అక్కడ వేసిన బోరులో మోటారు ఉండి పోయిందని దానిని తీసేందుకు ప్రయత్నిస్తున్నామని త్వరలోనే సమస్యను పరిష్కరించి తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. 10వ వార్డు కౌన్సిలర్ మొగలి దొరబాబు మాట్లాడుతూ సూరీడు చెరువు అభివృద్ధి పనులు జరుగుతుండగా చెరువును పాడు చేస్తున్నారని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు వద్ద కాపలాదారులను ఏర్పాటు చేయాలని కోరారు. ఏఈ ప్రభాకర్ మాట్లాడుతు అక్కడ కాపలాదారులను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 4వ వార్డు కౌన్సిలర్ బి.సత్తిబాబు ఎస్సీ స్మశాన వాటిక సమస్యను ప్రస్తావించగా దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ బదులిస్తూ యంత్రాల ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైస్ చైర్మన్ గంధం నాగేశ్వరరావు కమిషనర్ సత్యనారాయణ పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన పాలన

ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు


గుడివాడలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు

పెద్దాపురం: సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో రాష్ట్రంలో మెరుగైన పాలన కొనసాగుతుందని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని గుడివాడలో రూ.80 లక్షలతో నిర్మించిన సచివాలయం, విలేజ్ క్లినిక్ భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కన్న కలలను సాకారం చేస్తూ సచివాలయాలను స్థాపించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో వలంటీర్, సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. రైతన్నలకు అందుబాటులో వ్యవసాయ సేవలందించాలని రైతు భరోసా కేంద్రాల ద్వారా మెరుగైన సేవలందించే చర్యలు చేపట్టారని చెప్పారు. సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకే సత్యవతి, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, సర్పంచ్ కనపర్తి సీమదొర, సర్పంచ్‌లు ఒబిలిశెట్టి అబ్బాయి, కొత్త చక్రరావు, నల్లల గోవిందు, కామన రామకృష్ణ, పులిమేరు పీఏసీఎస్ అధ్యక్షులు గోపు నారాయణమూర్తి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కంటే వీర్రాఘవరావు, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు గోపు మురళి, ఎంపీడీఓ అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి స్పందనకు పది అర్జీలు

పెద్దాపురం ఆర్డీఓ సీతారామారావు


స్పందనలో అర్జీ స్వీకరిస్తున్న పెద్దాపురం ఆర్డీఓ సీతారామారావు

పెద్దాపురం: వారం వారం నిర్వహించే డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం పది అర్జీలు అందినట్లు పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. పాసు పుస్తకం కావాలని, భూ తగాదా పరిష్కరించాలని, భూసర్వే చేయించాలని, టిడ్కో గృహాల కాలనీలో వసతులు కోరుతూ వినతులు అందాయన్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో వచ్చే ప్రతీ అర్జీని ఆయా శాఖకు బదిలీ చేసి సమస్యను పరిష్కంచరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించానన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ బాలామణి, డీటీ భానుకుమార్, మున్సిపల్ మేనేజర్ జ్యోతి రాణి, ఏడీఏ దైవకుమార్, సీడీపీఓ ఉష తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాల్లో అభ్యంతరాలు స్వీకరించాలి


బీఎల్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి

సామర్లకోట: తుది ఓటర్ల జాబితాలో ఓటర్ల నుంచి అభ్యంతరాలుంటే వాటిని స్వీకరించి నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో బీఎల్‌ఓల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలను ప్రతీ పోలింగ్ బూత్‌లలోనూ ప్రదర్శించాలని సూచించారు. నవంబరు నెలలో మొదటి శని, ఆదివారాల్లో జరిగే ప్రత్యేక ఓటర్ల డ్రైవ్ కార్యక్రమానికి బీఎల్‌ఓలు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రతీ ఓటరు జాబితాలను పరిశీలన చేసుకొనేలా ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు, సర్వే డీటీ పవన్, ఆర్ఐ బాలాజీ, దుర్గాప్రసాద్, శేఖర్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌వీ రమణ

సామర్లకోట: ఉపాధ్యాయులందరూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని స్టేట్ సైన్సు టాస్క్‌ఫోర్స్ అధికారి ఆర్‌వీ రమణ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా సైన్సు ఆఫీసరు ఎం.శ్రీనివాస్ వినీల్‌తో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ లేబరేటరీలను ప్రతీ టీచరు ఉపయోగించాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశీలనా నైపుణ్యాల పెంపుదలకు కృషి చేయాలని చెప్పారు. పాఠశాల నిర్వాహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ, సైన్సు టీచర్ ఎల్‌వీ కుమారిలను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 పి.పుల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రంలో భక్తుల రద్దీ


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరీ సమేత కుమారారామ భీమేశ్వరస్వామి ఆలయానికి సోమవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో స్వామిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. పిఠాపురం మహారాజా గోత్రనామాలతో అర్చకులు వేమూరి సోమేశ్వరశర్మ, కొంతేటి జోగారావు, సన్నిధిరాజు వెంకన్న, చెరుకూరి రాంబాబు, శ్రీకాకుళపు వినయ్‌లు తొలి పూజ, అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం దేవస్థానం తరపున అన్నదానం ఏర్పాటు చేశారు. ఈఓ డి.నాగమల్లేశ్వరరావు, ట్రస్టు బోర్డు సభ్యులు, దేవాదాయశాఖ సిబ్బంది భక్తులకు సేవలందించారు. పంచారామ క్షేత్రంలో వేంచేసిన వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఈఓ డి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

సురక్ష శిబిరంలో 456 మందికి పరీక్షలు


రోగులకు మందులు అందజేస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండలంలోని పొన్నాడ గ్రామ సచివాలయం–2లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో 456 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు వైద్యాధికారి సౌజన్య తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి రాణి, కో ఆప్షన్ సభ్యులు కారే శ్రీనివాసరావు, ఎంపీడీఓ పి.వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురు అరెస్టు

సామర్లకోట: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కాకినాడ కోర్టుకు తరలించినట్లు సీఐ కె.దుర్గాప్రసాద్ తెలిపారు. ఆదివారం రాత్రి వాహనచోదకులకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో ఐదుగురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలను నడుపుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు వారిని అరెస్ట్ చేసి సోమవారం కోర్టుకు తరలించగా ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధించారన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
E.A.No.358/22 in E.P.No.84/2020
O.S.No.547/2015
Between:
... పిటీషనర్
మరియు
... రెస్పాండెంట్స్
To: 2nd Respondent
... 16-11-2023 ...
BINDU SREE VEMURI
MVJR Associates, Advocates
Flat No.B-1, Pydah Heights-II, Ungaralavari Street, Salipet, KAKINADA. Cell : 94016 24206